

శంకర్‌నాయక్‌ను పరామర్శిస్తున్న మాజీ మంత్రి సత్యవతి, మాజీ ఎంపీ కవిత, బీఆర్ఎస్ నాయకులు

మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు పరామర్శ

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 22 : మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ తండ్రి కేవ్లానాయక్ రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలో శనివారం మధ్యాహ్నం అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోత్ కవిత, ఏనుగుల రాకేశ్‌రెడ్డి, ఎంపీ బలరాంనాయక్ ఆదివారం కేవ్లానాయక్ మృతదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. శంకర్‌నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అం గోతు బిందు, ఎండీ ఫరీద్, బీఆర్ఎస్ నాయకులు బోడ లక్ష్మణ్ నాయక్, వెం కన్న, మురళి తదితరులు శంకర్‌నాయక్‌ను పరామర్శించారు.

కురవి: ఆలా నాయక్ స్తూపం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు

'ఆలా' ఆశయ సాధన కోసం ఉద్యమించాలి

కురవి, సెప్టెంబర్ 22 : సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కమిటీ సభ్యుడు, అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు, కురవి మండల కార్యదర్శి కామ్రేడ్ మాలోత్ ఆలా ఆశయ సాధన కోసం ఉద్యమించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు మండల వెంకన్న పిలుపునిచ్చారు. ఆలా సంతాప సభ పార్టీ సబ్ డివిజన్ సహాయ కార్యదర్శి పాపయ్య అధ్యక్షతన కురవి మండలం రాజోలు గ్రామ శివారు బాలుతండాలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.. విప్లవ పార్టీ నిర్మాణానికి కట్టుబడి ఆలా నిస్వార్థంగా పనిచేశారని, 2009లో డోర్నకల్ నియోజకవర్గం నుంచి సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారని అన్నారు. ఆలా మరణం ఉద్యమాలకు తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య, నందగిరి వెంకటేశ్వర్లు, హలవత్ లింగన్న, సద్గురు, ఊడుగుల లింగన్న, ఆలకుంట్ల సాయిలు యాకయ్య, కోటేశ్, లక్ష్మయ్య, మండల అధ్యక్షుడు తోట లాలయ్య, పోతుల రామ్మూర్తి, నామ సైదులు, వీరన్న పాల్గొన్నారు.

డోర్నకల్‌లో సమ్మేళనంలో పాల్గొన్న 1996-1997 పూర్వ విద్యార్థులు

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

డోర్నకల్, సెప్టెంబర్ 22 : డోర్నకల్ జడ్పీహెచ్ఎస్‌లో 1996-1997 పదో తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 80మంది విద్యార్థులు పాఠశాల వేదికపై కలుసుకొని ఆనందంగా గడిపారు. తాము చదువుకున్న పాఠశాలకు రూ.20 వేలతో కుర్చీలు అందజేశారు. చదువు చెప్పిన ఉపాధ్యాయులు శ్రీనివాస్, వెంకటేశ్వర్లును సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం నరసింహారావు, పూర్వ విద్యార్థులు సాదనాల రాము, నల్లబెల్లి రమేశ్ ,ఉపేందర్ వీరస్వామి, జమాల్ పాషా, వెంకట్రామ్ పాల్గొన్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331774

PLAY SCHOOL TEACHER JOB

★గీజుబాయ్ సెట్విన్ వారి దసరా Pre School టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాం (PPTTC) ప్లే వే మెథడ్ బోధన, అక్టోబర్-2 నుండి ప్రారంభం. ట్రైనింగ్‌కి హాజరై SETWIN ద్వారా Govt. సర్టిఫికెట్ & ఉద్యోగం పొందండి. సెల్: 7382733795, 9491818630, HNK.
NTW-000

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు (ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

రైతు వేదికలు వెల వెల

- ఏడాదిగా నిర్వహణ నిధులు విడుదల చేయని ప్రభుత్వం
- సొంతంగా ఖర్చు పెట్టలేక ఇబ్బందులు పడుతున్న ఏఈవోలు
- పిచ్చి మొక్కలు, దుమ్ము, ధూళితో దర్శనం
- కొన్ని చోట్ల శిథిలావస్థకు చేరుతున్న భవనాలు

పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్న బయ్యారం మండలం కంబాలపల్లిలోని రైతు వేదిక

బయ్యారం, సెప్టెంబర్ 22 : అన్నదాతల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన రైతు వేదికలు వెలవెలబోతున్నాయి. వాటి నిర్వహణను పట్టించుకోకపోవడంతో శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో విస్తరణ అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు సాగులో సలహాలు, సూచనలు ఇవ్వడానికి, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడానికి, వారికి ప్రభుత్వ పథకాలు అందించేందుకు ప్రతి క్లస్టర్ పరిధిలో ఒక రైతు వేదికను నిర్మించింది. నిత్యం ఇందులో వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈవో) అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంది. నిర్వహణ కోసం ఒక్కో వేదికకు రూ. 9 వేలు ప్రతినెలా మంజూరు చేసింది. విద్యుత్ బిల్లు, వాచ్‌మెన్, స్టేషనరీ కోసం ఖర్చుచేయడంతో పాటు ప్రతి మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొనే రైతులకు కావాల్సిన వాటర్, టీ వంటి వాటికి వినియోగించేలా చర్యలు తీసుకుంది. ప్రస్తుత ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో వీటి నిర్వహణ ఏఈవోలకు ఆర్థిక భారంగా మారింది. తమ సొంత డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తుండడంతో వారు చేతులెత్తేస్తున్నారు. దీంతో పిచ్చి మొక్కలు, దుమ్ము, ధూళితో రైతు వేదికలు దర్శనమిస్తున్నాయి. పలుచోట్ల శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. నెలలుగా వీటి తాళం కూడా తీయకపోవడంతో లక్షలు వెచ్చించి నిర్మించిన వేదికలు నిరుపయోగంగా మారుతున్నాయి.

మరింత భారంగా రైతు సంబురాలు

నిర్వహణ నిధులు రాక ఇబ్బంది పడుతున్న ఏఈవోలకు రైతు సంబురాలు మరింత భారంగా మారాయి. ఇటీవల రుణమాఫీ సందర్భంగా సంబురాలు నిర్వహించాలని ఆదేశించిన రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా మంజూరు చేయకపోవడంతో చాలాచోట్ల నామమాత్రంగానే క్యాక్రమాన్ని నిర్వహించాల్సి వచ్చింది. అలాగే జిల్లాలో 82 రైతు వేదికలుండగా 16 వేదికల్లోనే వీసీ సౌకర్యాన్ని కల్పించారు. కొత్త మండలాలైన సీరోలు, ఇనుగుర్తికి వీసీ పరికరాలు అందలేదు. కొన్ని చోట్ల ఇంటర్నెట్ సౌకర్యం లేకపోవడంతో ఏఈవోలు తమ మొబైల్ ఫోన్‌తో కనెక్ట్ చేస్తూ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతు వేదికల నిర్వహణకు నిధులు మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు.

ప్రభుత్వానికి నివేదిక పంపాం

రైతు వేదికల నిర్వహణకు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి నివేదిక పంపాం. ప్రతి నెల ఒక్కో రైతు వేదికకు రూ. 9 వేల నిర్వహణ నిధులు రావాల్సి ఉంది. కొన్ని నెలలుగా వాటి విడుదల లేకపోవడంతో ఏఈవోలు ఇబ్బంది పడుతున్న మాట వాస్తవమే. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. కొన్ని ఏజెన్సీ మండలాల్లోని రైతు వేదికలకు వీసీ సౌకర్యం కల్పించినప్పటికీ అక్కడ ఇంటర్‌నెట్ లేకపోవడంతో ఆ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

– కే అభిమన్యుడు, జిల్లా వ్యవసాయాధికారి, మహబూబాబాద్

ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలి

తొర్రూరు, సెప్టెంబర్22 : ప్రజలకిచ్చిన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బొల్లం అశోక్ డిమాండ్ చేశారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మహాసభలకు సూచికగా పార్టీ జెండాను పట్టణ కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చి గాలికి వదిలేశాయని, రైతులు పండించిన పంటలకు మద్దతు ధర హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం హామీ విధంగా వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి రూ.12వేలు, ఉపాధి కూలీలకు రోజు వేతనం రూ.400, పేద మహిళలకు నెలకు రూ.2500 ఇవ్వాలని, కొత్త రేషన్‌కార్డులు, ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు. పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పట్టణంలోని రెండు శాఖల నూతన కమిటీలను ఎన్నుకున్నారు. మొదటి శాఖ కార్యదర్శిగా జమ్ముల శ్రీనివాస్, రెండో శాఖ కార్యదర్శి బొల్లం మమతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల కార్యదర్శి ఎండీ యాకూబ్ ప్రకటించారు. కొమ్మనబోయిన యాకయ్య, మమత అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో సీపీఎం నాయకులు మార్క సాంబ య్య, డొనుక దర్గయ్య, ఉమ్మగాని యాకయ్య, దొమ్మాటి సోమయ్య, పొడగంటి ఎల్లమ్మ, పల్లె వెంకటేశ్వర్లు, జిగిజర్ల శ్రీను, క్రాంతికుమార్, నగేశ్, రామకృష్ణ, నవీన్‌బాబు, ప్రమీల, శైలజ పాల్గొన్నారు.

సీపీఎం జెండాను ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న రాజమౌళి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 22 : కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు సమ్మెట రాజమౌళి అన్నారు. ఆదివారం పట్టణంలోని గిరిప్రసాద్ నగర్ కాలనీలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల వేళ అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, వెంటనే అమలు చేయాలన్నారు. మూడోసారి అధికారంలోని వచ్చిన మోదీ నిత్యావసర సరుకుల ధరలుపెంచి పేదలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో యాకయ్య, హేమనాయక్, వెంకన్న, రాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కంఠమహేశ్వరగౌడ సంఘం అధ్యక్షుడు శేఖర్‌గౌడ్

గౌడ కులస్తుల అభివృద్ధికి కృషి చేయాలి

తొర్రూరు, సెప్టెంబర్ 22: గౌడ కులస్తుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని శ్రీ కంఠమహేశ్వర గౌడ సంఘం అధ్యక్షుడు నిమ్మల శేఖర్‌గౌడ్ కోరారు. ఆదివారం పట్టణంలోని అమ్మాపురం రోడ్డులో గల డబుల్ బెడ్రూం గ్రౌండ్‌లో నిర్వహించిన శ్రీ కంఠ మహేశ్వరగౌడ పరపతి సంఘం ప్రథమ వార్షికోత్సవాన్ని గౌరవ అధ్యక్షుడు చీకటి రమేశ్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గౌడ కులస్తుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలన్నారు. గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ గౌడ కులస్తులకు కమ్యూనిటీ భవనాలు నిర్మించాలని కోరారు. సంఘం ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించడంతోపాటు అనారోగ్యానికి గురైన గీత కార్మికులకు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అధ్యక్ష, కార్యవర్గాన్ని సంఘం సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోపా డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేశ్‌గౌడ్, నాగపురి అశోక్, దీకొండ శ్రీనివాస్, రావుల యాదగిరి, బొమ్మగాని ఓం ప్రకాశ్, జనగాం రామ్మూర్తి, బొలగాని ఉప్పలయ్య, ఐలయ్య, బొమ్మగాని యాకయ్య, నిమ్మల రవి, చీకటి శంకరయ్య, యాకయ్య, పెద్ద సతీశ్, శంకర్, రాజేశ్, రామచంద్రయ్య, రవీందర్, స్వామిగౌడ్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో కార్మికుడి మృతి

ఇనుగుర్తి, సెప్టెంబర్ 22 : విద్యుదాఘాతంతో కార్మికుడు మృతిచెందిన ఘటన ఆదివారం ఇనుగుర్తి మండలంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. ఒడిశా రాష్ట్రానికి చెందిన మోహిత్ రంజన్‌దుర్గ(19) మండలంలోని మీత్యాతండా పరిధిలోని రత్నశీలా క్వారీలో పనిచేస్తున్నాడు. శనివారం రాత్రి డ్యూటీలో ఉన్న రంజన్‌దుర్గ క్వారీలోని నీటిని బయటకు పంపడానికి మోటరు పెడుతూ షార్ట్ సర్క్యూట్‌కు గురై క్వారీలో పడి మృతి చెందాడు. ఆదివారం క్వారీలోని నీళ్లను బయటకు పంపించి మృతదేహాన్ని బయటకు తీశారు. ఈ విషయమై నెల్లికుదురు ఎస్సై రమేశ్‌బాబును వివరణ కోరగా.. పూర్తి సమాచారం తెలియాల్సి ఉందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గోడకూలి మహిళ ..

పెద్దవంగర, సెప్టెంబర్ 22 : ప్రమాదవశాత్తు గోడకూలి మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని గంట్లకుంట గ్రామంలో ఆదివారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. బెల్లకొండ భద్రమ్మ (62) ఉదయం ఇంటి ముందు కూర్చున్నది. ప్రమాదవశాత్తు ఇంటి గోడ కూలి మృతి చెందింది. ఆమెకు కొడుకు, కుమార్తె ఉన్నారు.

30న చలో హైదరాబాద్

తొర్రూరు, సెప్టెంబర్ 22: పీడీఎస్‌యూ 50 వసంతాలు నిండిన సందర్భంగా ఈ నెల 30న హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న సంబురాల పోస్టర్‌ను ఆదివారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవన్‌లో పూర్వ, ప్రస్తుత పీడీఎస్‌యూ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసుపులేటి మధు, పంతం సురేందర్, సంజయ్, యాకయ్య, యుగేంధర్, సాంబ, రామ్‌చరణ్, నందీశ్వర్, నరేందర్, నరేశ్, అసిఫ్, శివ, మనోజ్, వెంకట్, కొత్తపల్లి రవి, ముంజంపల్లి వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

పగిడిపల్లిలో ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

చిన్నగూడూరు, సెప్టెంబర్ 22 : తాగునీటి కోసం మండలంలోని పగిడిపల్లి గ్రామ ప్రజలు అవస్థలు పడుతున్నారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పలువురు మహిళలు ఆదివారం బిందెలతో రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 22 రోజుల నుంచి గ్రామానికి తాగునీటి సరఫరా నిలిచిపోయిందన్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. అధికారులు స్పందించి గ్రామానికి తాగునీటి సౌకర్యం కల్పించాలని మహిళలు కోరారు. కార్యక్రమంలో బుచ్చమ్మ, వీరమ్మ, పూలమ్మ, సింధూజ, లక్ష్మి, సైదమ్మ పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న స్నేహితులు

రోగులకు పండ్లు పంపిణీ

గూడూరు, సెప్టెంబర్ 22 : తమ స్నేహితుడి జయంతి సందర్భంగా తోటి స్నేహితులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మండల కేంద్రానికి చెందిన గంప సాయి అనే యువకుడు కొద్ది నెలల క్రితం విద్యుదాఘాతంతో మృతిచెందాడు. కాగా, ఆదివారం సాయి జయంతి సందర్భంగా తల్లిదండ్రుల సాయంతో అతడి స్నేహితులు స్థానిక సీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లుకేశ్, నారాయణ, రాజు, శ్రీనివాస్, ఈరలాల్, రంజిత్, దీపక్, కార్తీక్, శివ పాల్గొన్నారు.

పీఆర్టీయూ టీఎస్ మండల కమిటీ

తొర్రూరు, సెప్టెంబర్ 22: పీఆర్టీయూ టీఎస్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంకా భద్రీనారాయణ, మిర్యాల సతీశ్‌రెడ్డి తెలిపారు. డివిజన్ కేంద్రంలోని లయన్స్ భవన్‌లో నిర్వహించిన సంఘం సమావేశంలో మండల అధ్యక్షుడిగా జినుగ విప్లవ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పులి ముత్తిలింగం, అసోసియేట్ అధ్యక్షుడిగా కే వసుందర్, మహిళా ఉపాధ్యక్షురాలిగా నాయిని అనుపమ, కార్యదర్శిగా మహ్మద్ రంజాన్, మహిళా కార్యదర్శిగా సీహెచ్ స్వప్నను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎన్నికల అధికారులుగా గంటిశెట్టి రమేశ్‌కుమార్, సురేశ్‌కుమార్ వ్యవహరించారు. సమావేశంలో రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు చీకటి వెంకన్న, శ్రీధర్‌రెడ్డి, మద్ది లింగమూర్తి, భూసాని సోమయ్య, ప్రభాకర్, రవీందర్, జయపాల్‌రెడ్డి, యాకూబ్‌అలీ, రమేశ్, శ్రీనివాస్, అశోక్, గెజిటెడ్ హెచ్ఎం వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

నియామక పత్రాలను అందజేస్తున్న సంఘ జిల్లా బాధ్యులు

14,247 ఎకరాల్లో పంట నష్టం

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 22 : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లాలోని 16,547 మంది రైతులకు చెందిన 14,247 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏఈవోలు, ఏవోలు, క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రభుత్వానికి అందజేసినట్లు పేర్కొన్నారు. వరి 15,063 మంది రైతులకు 12,371 ఎకరాల్లో, పత్తి 462 మంది రైతులకు 605 ఎకరాల్లో, మక్కజొన్న 777 మంది రైతులకు 993 ఎకరాల్లో, పెసర 50 మంది రైతులకు 87ఎకరాల్లో, మిర్చి 184 మంది రైతులకు 158 ఎకరాల్లో, బొప్పాయి ఆరుగురు రైతులకు 24 ఎకరాల్లో, అరటిలో ఎకరంలో, వెదురు నలుగురు రైతులకు 8 ఎకరాల్లో నష్టం జరిగిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పేర్కొన్నారు.

కాళోజీ వాకర్స్ నూతన కమిటీ

మహబూబాబాద్ రూరల్ : కాళోజీ వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీని పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో అసోసియేషన్ అధ్యక్షుడు నామిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా డోలి సత్యనారాయణ, ముఖ్య సలహాదారులుగా మైస నాగయ్య, శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మయ్య, కోశాధికారిగా సోమ విష్ణువర్ధన్, సమన్వయకర్తగా మందాటి మధుసూదన్, గౌరవ సలహాదారులుగా నాగేశ్వర్‌రావు, మట్యానాయక్, వెంకన్న, వీరన్నను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో దేవేందర్, మల్లారెడ్డి, అలీ, దేవ్‌సింగ్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఉపాధ్యాయుడు మృతి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 22: అనారోగ్యంతో ఉపాధ్యాయుడు మృతి చెందిన ఘటన పట్టణంలో ఆదివారం జరిగింది. స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. పట్టణానికి చెందిన బొడ్డుపల్లి శంకర్ (45) మండలంలోని బ్రాహ్మణపల్లి ఎంపీపీఎస్‌లో ఎస్జీటీగా విధులు నిర్వర్తిస్తున్నాడు. వారం రోజుల నుంచి జ్వరం రావడంతో పట్టణంలోని ఓ దవాఖానలో చికిత్సపొందుతూ ఆదివారం మృతి చెందాడు. శంకర్‌కు భార్య , ఇద్దరు కొడుకులు ఉన్నారు. పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆయనకు నివాళులర్పించారు.

నేటి నుంచి మెగాలోక్ అదాలత్

కురవి(సీరోలు), సెప్టెంబర్ 22 : ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మహబూబాబాద్ కోర్టులో నేటి నుంచి 28 వరకు మెగాలోక్ అదాలత్ ఉంటుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీరోలు ఎస్సై నగేశ్ తెలిపారు. సీరోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలపై కేసులుంటే రాజీ చేసుకోవడానికి ఇది మంచి వేదిక అని అన్నారు. యాక్సిడెంట్, కొట్టుకోవడం, ఛీటింగ్, వివాహ బంధానికి సంబంధించిన కేసులను మెగా లోక్‌అదాలత్‌లో రాజీ చేసుకోవాలన్నారు. వివరాలకు సీరోలు పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం

కేసముద్రం, సెప్టెంబర్ 22 : మండలంలోని కోరుకొండపల్లి గ్రామానికి చెందిన గైరబోయిన నవీన్‌కు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్రగాయాలు కాగా, హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ఆయనను పరామర్శించి, రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట మెపా నాయకులు చిరుత వెంకన్న, నేరటి రాజు, దండు చిరంజీవి, పెండ్యాల కృష్ణ, అశోక్, రమేశ్, సురేశ్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

కేసముద్రం : రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. ఇనుగుర్తి మండలం చీన్యాతండాకు చెందిన గుగులోత్ చంద్రమౌళి బైక్‌పై కేసముద్రం వస్తున్నాడు. కేసముద్రం నుంచి ఇనుగుర్తికి వెళ్తున్న ఆటో ఎదురెదురుగా ఢీ కొనడంతో చంద్రమౌళి గాయాలయ్యాయి. స్థానికులు అతడిని 108 వాహనంలో ఏరియా వైద్యశాలకు తరలించారు.

నెల్లికుదురులో..

నెల్లికుదురు : రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలో జరిగింది. ఎస్సై రమేశ్‌బాబు కథనం ప్రకారం.. మరిపెడ మండలానికి చెందిన చిదిరాల నాగరాజు శనివారం రాత్రి నెల్లికుదురు నుంచి నర్సింహులపేట మీదుగా మరిపెడకు వెళ్తున్నాడు. నెల్లికుదురు ఆదర్శ పాఠశాల సమీపంలో ఎదురుగా వస్తున్న బ్రాహ్మణకొత్తపల్లి గ్రామానికి చెందిన పిట్టల ఎల్లయ్య బైక్‌ను ఢీ కొట్టడంతో ఎల్లయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడిని దవాఖానకు తరలించి, ఆటో డ్రైవర్ నాగరాజుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 22 : గిరిజన మహిళకు అన్యాయం చేసిన ఉపాధ్యాయుడు వీరభద్రాన్ని వెంటనే సస్పెండ్ చేయాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసునాయక్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కురవి మండలం రేకులతండాకు చెందిన సుగుణకు 30 సంవత్సరాల క్రితం టేకులతండాకు చెందిన వీరభద్రంతో పెండ్లి జరిగింది. వీరికి ఇద్దరు సంతానం. అనంతరం వీరభద్రం ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తూ చట్ట వ్యతిరేకంగా మరో మహిళను రెండో పెండ్లి చేసుకున్నాడు. ఆమెకు కూడా ఇద్దరు సంతానం. తన సర్వీస్ బుక్, హెల్త్‌కార్డులో రెండో భార్య, వారి పిల్లల పేర్లను నమోదు చేయించాడు. ఈ విషయంపై డీఈవోకు ఫిర్యాదు చేశామని, విచారణ అధికారిగా ఎంఈవో పూల్‌చంద్‌ను నియమించారని వాసునాయక్ పేర్కొన్నారు. ఎంఈవో పూల్‌చంద్ వీరభద్రం వద్ద డబ్బులు తీసుకొని డీఈవోకు తప్పుడు రిపోర్ట్‌ను అందజేశాడని, మొదటి భార్య సుగుణకు అన్యాయం చేస్తున్న వీరభద్రాన్ని వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. గిరిజన బాధితురాలికి న్యాయం జరిగే వరకు దశలవారీగా పోరాటం చేస్తామని పేర్కొన్నారు.

చెరువు కట్ట గండిని పూడ్చాలి

నెల్లికుదురు, సెప్టెంబర్ 22 : ఇటీవల కురిసిన వర్షాలకు మండల కేంద్రంలోని మైల సముద్రం కుంట కట్టకు గండిపడి నీళ్లనీ వృథాగా పోతున్నాయని, తక్షణమే కుంట గండిని పూడ్చాలని బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు పులి రామచంద్రు కోరారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. కుంట కట్టకు గండి పడడంతో సుమారు 500ఎకరాల్లో పంట పొలాలు పూర్తిగా కొట్టుకుపోయాయన్నారు. ఉన్నతాధికారులు స్పందించి గండిని పూడ్చి రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతులు కోల సోమయ్య, నల్ల మల్లయ్య, వెంకట్‌రెడ్డి, నర్సింహారెడ్డి, వెంకన్న, సాయిలు పాల్గొన్నారు.

క్రషర్‌పై చర